

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## టిడిపి నగర అధ్యక్షుడు గుత్తాను సన్మానించిన జనసేన నేతలు



**బుచ్చి మే 18 ప్రభాతవార్త** బుచ్చి పట్టణ టిడిపి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తా శ్రీనివాసుల్ని బుచ్చి మండలం జనసేన అధ్యక్షులు మాదవ్, జనసేన నాయకులు సురేష్,సాయి అభి,బాబు, సాయి,మనోజ్, శేఖర్, కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.శాలువ కప్పి సన్మానించారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వ నేతృత్వంలో తీసుకునే కార్యక్రమాల గురించి వారు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు గుత్తా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ఆత్మకూరులో భారీగా తిరంగా యాత్ర






**ఆత్మకూరు, మే 18, ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా భారత రత్న బలాల కార్యక్రమాన్ని కీర్తిస్తూ ఆత్మకూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం తిరంగా యాత్రను భారీగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి , స్థానిక శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఈయాత్రను జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుంచి సనోమశిల రోడ్, బిఎస్ఆర్ సెంటర్, బస్టాండ్ మీదుగా సత్రం సెంటర్‌వరకు తిరంగా యాత్ర సాగింది. ప్రతి ఒక్కరూ త్రివర్ణపతాకాలను చేతపట్టి వందేమాతరం నినాదాలతో ఆత్మకూరు పట్టణం మారుమ్రోగింది. ఈసందర్భంగా ఆనం మాట్లాడుతూ ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన సైనికులకు యావత్ భారతదేశం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ దేశ ఔన్నత్యాన్ని, భారతీయుల ఐకమత్యాన్ని చాటే నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం తిరంగా యాత్రను నిర్వహించిందన్నారు. మన ఆడపడుచుల కుంకుమను చెరిపివేసిన ఉగ్రవాదులపై ఆపరేషన్ సింధూర్‌ేతో ప్రతీకారం తీర్చుకొని యావత్ ప్రపంచానికి మన దేశ రక్షణ దళాల కీర్తి ని తెలియజేయడమే తిరంగా యాత్ర ముఖ్య లక్ష్యమన్నారు. భారత ప్రభుత్వానికి ప్రధానమంత్రికి తోడుగా ఉన్నామని చెప్పేందుకే రాష్ట్రమంతా ఈ యాత్రలు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, ఎన్‌డిసిసిబి చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరి గిరినాయుడు, ఆత్మకూరు పట్టణానికి చెందిన పలు స్వచ్ఛందసంస్థల నాయకులు, పుర ప్రముఖులు, ఎన్‌డిఎ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి ఆశీస్సులు కావలికి ఉండాలి : ఎమ్మెల్యే



**కావలి, మే 18 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వాముల మంగళ శాసనాలతో ఎంతో వైభవంగా జరిగిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.



ఆదివారం విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గ ప్రజలకు వాసవి ఆమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఆలయ కమిటి బాధ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శృంగేరిపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతి ఒక జ్ఞాపికను ఎమ్మెల్యేకు అందచేసి దుశ్శాలువాతో సత్కరింపచేశారు. కుంభాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. భక్తులందరిని ఆయన పలుకరించారు. ఎమ్మెల్యే దగుమాటికి శృంగేరిపీఠాధిపతి ఆశీస్సులు అందచేశారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కనిగిరి జలాశయ బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**కోవూరు, మే 18 ప్రభాతవార్త** ఇటీవల కనిగిరి జలాశయం ప్రధాన కాలువలో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన బాలురు నందు, చందు కుటుంబ సభ్యులకు కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అండగా నిలిచారు. ఇటీవల బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేసిన ఆమె బాధితుల కుటుంబ పరిస్థితిని గమనించి మరో రూ. 1 లక్ష ఆర్థిక సాయాన్ని ఆదివారం ఆందజేసి వారిని ఆదుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో చిన్నపడుగుపాడులోని వారి ఇంటికి వెల్లిన పెన్నా డెల్టా ఛైర్మన్‌గోపిరెడ్డి,టిడిపి నాయకులు మదన్‌రెడ్డి,ఇతర నాయకులు మృతుల తల్లితండ్రులు గోవిందయ్య, శేషమ్మలకు ఆర్థిక సాయాన్ని ఆందజేశారు. భాదిత కుటుంబానికి అండగా వుంటామని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకోని రావాలని వారికి భరోసా ఇచ్చారు. మంచి మనస్సు చాటుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మకు భాదిత కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 18 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ సౌజన్యంతో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఆదివారం నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. స్థానిక ఆర్.ఎస్.ఆర్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను కమిషనర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలోని ప్రముఖ నిర్మాణ సంస్థలతో నెల్లూరు సిటీ నియోజకవర్గ యువత కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నారని తెలిపారు. పట్టభద్రులైన యువత జాబ్ మేళాలోని ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తి కలిగిన ఉద్యోగాలను సాధించాలని కమిషనర్ సూచించారు

## నెల్లూరు గోమతీనగర్‌లో జరిగిన సిటీ నియోజకవర్గ మినీ మహానాడుకు విశేష స్పందన






**నెల్లూరు, మే 18, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు గోమతీనగర్‌లో జరిగిన సిటీ నియోజకవర్గ మినీ మహానాడుకు విశేష స్పందన లభించింది. నగర నలుమూలల నుండి తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. పసుపుమయంగా మారిన మినీ మహానాడు ప్రాంగణం. తెలుగుతమ్ముళ్లలో నూతన జోష్ నింపింది. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి నారాయణ. జ్యోతిప్రజ్వలన చేసి పార్టీ జెండా ఆవిష్కరించిన మంత్రి. మినీ మహానాడులో అభివృద్ధి పనులపై ఏడు ప్రతిపాదనలు చేసిన టీడీపీ నేతలు. పొంగూరు షరిణి పాయింట్స్, కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు సాధ్యమైంది. చరిత్రలో నిలిచిపోయేలా మా నాన్నను అఖండ మెజార్టీతో సిటీ వాసులు గెలిపించారన్నారు. అందరి సహకారంతో మా నాన్న నారాయణ నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తారన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. చంద్రబాబు పాలనలో సింహపురికి మంచి రోజులు వచ్చాయన్నారు. కార్యకర్తలకు మా కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ అవసరం తీరాక గాలికి వదిలేస్తారు, అండగా నిలిచిన కార్యకర్తలకు సంవత్సరానికి పది కోట్ల సొంత నిధులు ఇస్తున్న గొప్ప వ్యక్తి నారాయణ అన్నారు. కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నారాయణతో నాకు 30 ఏళ్ల పరిచయం ఉంది. ఆయన ఇంత గొప్ప నాయకులు అవుతారని అనుకోలేదు, ప్రజోపయోగమైన నిర్ణయాలతో జనం గుండెట్లో మంద్రి పదిలమైన స్థానం సంపాదించారన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని వైఎస్సార్‌సీపీ అప్పుల పాలు చేసి వెళ్ళిందన్నారు. రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిగా మారారన్నారు. ఆయన పాలనలో అన్ని వ్యవస్థలు గాడిన పడతాయి. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కార్యకర్తలంటే మంత్రి నారాయణకు సైనికులతో సమానం అన్నారు. పని చేయించుకొని వదిలేసే రకం కాదన్నారు. కుటుంబ సభ్యులుగా భావించి అండగా నిలిబడే రకం మంత్రి నారాయణ అన్నారు. అందుకే మంత్రి అంటే కార్యకర్తలకు అలివిగాని అభిమానం అన్నారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి నారాయణ అన్నారు. ప్రజా సమస్యల కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ఏకైక నేత మంత్రి నారాయణ అన్నారు. రాజకీయాల్లో మంత్రి నడవడిక చూసి చాలా నేర్చుకున్నా అన్నారు. నారాయణ మంత్రి కావటం రాష్ట్రానికి అదృష్టం అన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణకు టీడీపీ మారుపేరు అన్నారు. మినీ మహానాడులో చేసిన ప్రతిపాదనలన్నీ అమలు చేస్తామన్నారు. 2014లో నెల్లూరు సిటీలో 5250 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. 2019లో దురదృష్టవశాత్తు టీడీపీ ఓడిపోయిందన్నారు. 2024 ఎన్నికల్లో సిటీ నియోజకవర్గంలో 84 వేల ఇళ్లు తిరిగానన్నారు. అప్పుడే ప్రజా సమస్యల గురించి తెలుసుకున్నానన్నారు. ప్రజల జీవనశైలిని చూసి అర్థం చేసుకొన్నానన్నారు. పేదల పరిస్థితి చూసి చలించిపోయానన్నారు. పేదరికం నుంచి వచ్చిన నాకు ఆ ఇబ్బందులు ఎలా ఉంటాయో తెలుసునన్నారు. ప్రభుత్వంతో పాటు నా వంతు సహాయం చేయాలని భావించానన్నారు. అనుకున్నట్టుగానే ముందుకు సాగుతున్నానన్నారు. 2014-19లో టిడ్కో ఇళ్లు, అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటు నాకు సంతృప్తి కలిగించిందన్నారు. ఏళ్లతరబడి పరిష్కారం కాని భగత్ సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు ఇప్పించడం సంతోషాన్ని ఇస్తోందన్నారు. సిటీలో 5 వేల మందికి ఇంటి పట్టాల సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ప్రతి ఇంటికి రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందిస్తామన్నారు. 15 కోట్లతో వీఆర్‌సీ హైస్కూల్‌ను దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. నిరుపేద పిల్లలకు వీఆర్‌సీలో అడ్మిషన్స్ కల్పిస్తానన్నారు. సిటీలో ఏర్పాటు కానున్న ఎంఎస్‌ఎంఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. సిటీలో ఏర్పాటు కానున్న ఎంఎస్‌ఎంఈ పార్కు ద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. 52 కోట్లతో పంట కాలువల ఆధునీకరణ చేస్తామన్నారు. 175 కోట్లతో జాఫర్ సాహెబ్, సర్వేపల్లి కాలువల్లో పూడికతీత పనులు చేపడతామన్నారు. అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, సిటీ టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, కార్పొరేటర్లు, నాయకులు, ప్రెసిడెంట్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వీఆర్‌సీ ఆధునీకరణ పనులు పరిశీలించిన మంత్రి పొంగూరు నారాయణ, కుమార్తె షరణి

**నెల్లూరు, మే 18, ప్రభాతవార్త-వైద్యం** వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణితో కలిసి పరిశీలించారు. హైస్కూల్‌లో ఏర్పాట్లపై ఇండోర్ ప్లే ఎక్విప్‌మెంట్ ఏర్పాటుపై పొంగూరు షరిణి పలు సూచనలు ఇచ్చారు. ప్లే గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణంలో మార్పులు చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ కుమార్తె షరిణి మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లుగా మూతబడ్డ వీఆర్ హైస్కూల్‌పై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారని, దేశంలోనే మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. పిల్లలకి చదువులతో పాటు ఆటలు కూడా ముఖ్యమన్నారు. ఆహ్లాదభరిత వాతావరణం ఉంటే పిల్లలు చదువుల్లో రాణించగలరని, పాఠశాల అంటే అన్ని సౌకర్యాలు, సదుపాయాలు ఉండాలన్నారు. అందుకు తగ్గట్టుగా వీఆర్ హైస్కూల్ సిద్ధమవుతుందని తెలిపారు. జూన్ 12వ తేదీన ప్రారంభం అవుతుందన్నారు. చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న పీ-4 కింద కుమార్తె షరిణి కూడా కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకొంటానని చెప్పారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మంత్రి లోకేష్ ఆమోదంతో రూ.15కోట్లతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఎన్సైస్పీ ఆధ్వర్యంలో పనులు చకచకా సాగుతున్నాయన్నారు. నిరుపేద పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసేలా స్కూల్‌ని డిజైన్ చేశామన్నారు. ఏడాదికి వెయ్యి మంది చొప్పున ఐదేళ్లలో ఐదు వేల మంది పేద పిల్లలకి అడ్మిషన్ కల్పిస్తామని వెల్లడించారు. అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పీ-4తో పేరెంట్స్‌కి అండగా నిలబడతామని వీఆర్స్‌లో చేరబోయే పేద విద్యార్థుల్లో కొందరిని నా కూతురు షరిణి పీ-4 కింద దత్తత తీసుకోవడం గర్వంగా ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ద్వజారోహణం

### కోడిముద్దకోసం ఎగబడ్డ జనం





**బుచ్చి మే 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ద్వజారోహణ కార్యక్రమాన్ని అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీమల్లికార్జునస్వామి కి ఎదురుగా ఉన్నద్వజస్తంభం వద్ద ద్వజారోహణం చేస్తు ద్వజపఠం పై నందిశ్వరుడ్ని,కామాక్షితాయి కి ఎదురుగా ఉన్న ద్వజస్తంబానికి ద్వజపఠంపైన సింహవాహనాన్ని ఆవాహనం చేసి స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వఘ్నంగా జరిగేందుకు ముక్కోటి దేవతలు తరలిరావాలని ఆహ్వానిస్తు ద్వజారోహణం చేశారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి,సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి పర్యవేక్షించారు. మొదట గణపతిపూజ, స్వస్తివాచనం, దేవతాఆహ్వానం, బేరిపూజ, ద్వజపటమునకు ఆవాహనపూజ, ఇంద్రా ది అష్టదిక్పాలక ఆవాహనపూజ, ద్వజమునకు సం ప్రోక్షణ, వేదమంత్రాలతో ద్వజారోహణ, మంగళ హారతి, మంత్రపుష్పం, నిర్వహించారు. స్వామి వారి ద్వజస్థంభంనందు నంది, త్రిశూలం, డమరుగగురు ఏర్పరచి దర్భసూత్రం (త్రాడు)తో ద్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ద్వజారోహణ కార్యక్రమం నందు సింహం, త్రిశూలం, గుర్తులను ఏర్పరచి ద్వజపటం తోటి ద్వజారోహణం చేశారు. ఈకార్యక్రములో దేవతా స్వరూపముగా బలిముద్దులను (కొడిముద్ద) గా నివేదించారు. సంతానలేని దంపతులు కొడిముద్దకోసం ఎగబడ్డారు. భక్తులందరికి కోడిముద్దను అందజేశారు. ఈకార్యక్రమంలో సేవా కమీటి చైర్మన్ తిరువూరు అశోక్‌రెడ్డి, కనపర్తి నాగేంద్ర,తిరువాయిపాటి నందకుమార్, ముంగర సుధాకర్, శ్రీశైల శశిశేఖర్‌శర్మ, పాలూరు చాముండేశ్వరీ, కొల్లపూడి శారద, పెన్నతూరు సుమలత, గంద్రకోట రమాదేవి, జొన్నలగడ్డ వరలక్ష్మీ, ఇమ్మడిశెట్టి సౌజన్యలక్ష్మీ పాల్గోన్నారు.ఈ సందర్భంగా సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి మాట్లాడుతు దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆలయ అర్చకులు, సిబ్బంది ,పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## వేదపండితుల మంత్రోచ్చారణలమధ్య శృంగేరిపీఠాధిపతి చేతులమీదుగా కుంభాభిషేకం



**కావలి, మే 18 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ వాసవిమాత ఆలయ పునఃప్రతిష్ఠ కుంభాభిషేకం మహోత్సవం ఆదివారం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతిస్వామి స్వహస్తాలతో గావించారు. ఆలయంలోని వాసవి అమ్మవారు, నగరేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు, నవగ్రహాలకు పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగవైభవంగా కన్నులవిందుగా ఈ పూజలు సాగాయి. శృంగేరి పీఠాధిపతి భారతిస్వామి చేతులమీదుగా ఈ పునఃప్రతిష్ఠ కార్యక్రమం తిలకించిన భక్తజనం పులకించింది. వేలాదిమంది భక్తులను స్వామివారు ఆశీర్వదించారు. తీర్థప్రసాదాలు అందచేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని శృంగేరి పీఠాధిపతులు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి పట్టణంలో వాసవి ఆలయకమిటి వైశ్యనేతలు ఎంతో కష్టపడి ఆలయాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. ఆలయ కమిటి బాధ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ, ఓలేటి నాగేశ్వరరావు, చీదెళ్ల రామచంద్రరావు, గ్రంధి రమేష్, నల్లూరు రోశయ్య, సివిసి సత్యం, బొగ్గవరపు వెంటసత్యనారాయణ, కనమర్లపూడి వెంకటనారాయణ, కందుకూరి వెంకట సుబ్బుసత్యనారాయణ, బచ్చు వీరాస్వామి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదంశెట్టి వేణుగోపాల్, పొత్తూరి సురేంద్ర వెంకటగుప్తా, రాజా వెంకటరమణయ్య, అమరా నాగేశ్వరరావు, ఒరుగంటి వెంకటసురేష్‌బాబు, టంగుటూరి శివప్రసాద్, పేరూరి లక్ష్మినారాయణ, పెండ్యాల వేమారావు, వేమూరి దుగ్గిశెట్టి, ఏల్చూరి వెంకట రవికుమార్, గాదంశెట్టి మధుసూధన్‌రావు, ఇలింద్ర వెంకటేశ్వర్లు, నేరెళ్ల జాలరావులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ ఎయంసి డైరక్టర్ తిరివీధి ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, పట్టణంలోని వైశ్యనేతలు, పురప్రముఖులు పాల్గొన్నారు.



## కళాశాలలో లక్ష్మీజ్ఞానేశ్వరీ బాధ్యతల స్వీకరణ



**చేజర్ల మే 18 ప్రభాతవార్త** చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటూరు జిల్లా పివిపాళెంలో అధ్యాపకురాలుగా పనిచేస్తు లక్ష్మీజ్ఞానేశ్వరీ పదోన్నతిపై ఆదివారం కళాశాలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా కళాశాలలో లక్ష్మీజ్ఞానేశ్వరీ కి కళాశాల అధ్యాపకులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రత్యేక ఆధార క్యాంపులు

**చేజర్ల మే 18 ప్రభాతవార్త** చేజర్ల మండలంలో 15 గ్రామ సచివాలయాలు పరిధిలో ఉన్న ఎస్‌టిలకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వసుంధరా దేవి తెలిపారు. ఈనెల 19 వ తేది యనమదల, 20 వతేది నాగులవెలటూరు, 21 ఆదూరుపల్లి,22 పెరమళ్ళపాడు, 23 మాముడూరు. 24 చేజర్ల ఆయా గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఆధార్ క్యాంపులను ఎస్‌టిలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పడుగుపాడు పంచాయితీ ప్రత్యేక చొరవ

### వాహనదారులకు ప్రత్యేక ఏర్పాట్లు



**కోవూరు మే 18 ప్రభా తవార్త** వేసవిని , ఎండల్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్రవాహనదారులు ఇబ్బం దులు గ్రహించి ఇనుమ డుగు సెంట్‌లోని రైల్వేగేటు సెంటర్‌లో రైల్లే గేటు ప్రాంతంలో ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి సూచనల మేరకు పడుగుపాడు పంచాయితీ కార్యదర్శి హజరత్‌బాబు సర్పంచ్ లక్ష్మీనారాయణ చొరవ తీసుకున్నారు. ఆ ప్రాంతంలో ద్విచక్ర వాహన చోద కులకు ఎండ వేడిమి తగలకుండా గ్రీన్ మ్యాట్ ఏర్పాటుచేసి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో ద్విచక్రవాహన చోదకులు ఎంపిడిఒకి,సర్పంచ్‌కి, పంచాయితీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

## బుద్ధవిహార్‌నందు ధమ్మ ప్రవచన బోధన



**కావలిరూరల్, మే18 ప్రభాతవార్త** కావలి అంబేద్కర్‌నగర్‌లోని అంబేద్కర్ బుద్ధవిహార్ నందు బుద్ధవిహార్ నిర్వాహకులు, బౌద్ధాచార్యులు సంఘజ్యోతి, పూజల జయప్రకాష్ (జెపి) ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ ధమ్మసంఘువందన స్వీకరణ జరిగింది. అనంతరం ధమ్మ ప్రవచన బోధన జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ అధ్యాయం, 1వ భాగం 5వ అంశం మహామాయ మరణం సంఘప్రవచనాన్ని బౌద్ధాచార్యులు సంఘ జ్యోతి ప్రభోదించారు. అంబేద్కర్ జీవితచరిత్ర 2వ ప్రకరణము అంశము, జననం, బాల్యం గురించి కావలి జీవన్‌బోధి ప్రబోధించారు. అనంతరం గాండ్ల హరిప్రసాద్‌బోధి రచించిన ఏది సనాతన ధర్మం అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. జనపదం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహార్ ఉపాసక, ఉపాసికులకు, న్యూట్రిషన్ అందచేయడం జరిగింది.ఉపాసిక,ఉపాసకులు పూజల మమత, సిహెచ్ వంశిబోధి, ధన్యసి మదన్, ఉదయ్ భాస్కర్ కుటుంబసభ్యులు, పాలేటి సరిత, గాండ్ల హరిప్రసాద్‌బోధి బుద్ధవిహార్ విద్యార్ధులు పాల్గొన్నారు.

## పై అధికారుల ఆదేశాలతో పరిష్కారం: తహసిల్దార్



**కొడవలూరు, మే 18, ప్రభాతవార్త :** మండలంలో భూ ఆక్రమణలు జరుగుతున్నావని ఆరోపణలు వాటిపై, రేషన్, రైతు సమస్యలు జిల్లా అధికారులకు తెలియపరచి వారి ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటాంని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. మండల ప్రజలు నేడు జరిగే ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో పాల్గొని సమస్యలు తెలియపరచాలి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు వినతి పత్రాలు అందజేయాలి తదుపరి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



**ఇందుకూరుపేట, మే18, ప్రభాతవార్త** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్ధనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం దయాకర్‌రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థల దాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల పిల్లలకు పోనక, కనకమ్మ, యొక్క జీవిత విశేషాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట హైస్కూల్ టీచర్ పీవీ శేషయ్య, ఆశ్రమం మేనేజర్ మనోజ్, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై వీరేంద్రబాబు



**తోటపల్లిగూడూరు, మే18, ప్రభాతవార్త** మండలంలోని గ్రామాలలో ఆదివారం సాయం త్రం తోటపల్లి గూడూరు ఎస్సై వీరేంద్రబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై వీరేంద్రబాబు మాట్లాడుతూ వేసవి కాలం గనుక తాళాలు వేసి ఆరుబయట మిద్దెల పైన నిద్రిస్తూ ఉంటారు, అలా నిద్రించే సమయంలో ఇళ్ల తాళాలు పగలగొట్టి విలువైన వస్తువులను జాగ్రత్త పరుచుకోవాలని దొంగల భారి నుండి వస్తువులను భద్రపరుచుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గ్రామస్తులకు, మహిళలకు సూచించారు. అలాగే దొంగతనాలు జరగకుండా నివారించాలంటే మీ గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవైనా సంచరిస్తూ ఉంటే అలాంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా అందరూ కలిసికట్టుగా ఉండి మీ గ్రామంలో చినన చిన్న సమస్యలు ఏమైనా ఉంటే వాటిని గ్రామంలో కూర్చుని పరిష్కరించుకోవాలని ఎస్సై సూచించారు. ఇటీవల కాలంలో ఎక్కువగా గ్రామాలలో గ్యాస్ సిలిండర్లు వంట గదిలో ఉండే విలువైన వస్తువులు కూడా దొంగతనాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కైలాసం రాజా, చింతా సుమన్, ఊటుకూరు అవినాష్ తదితరులు ఉన్నారు.

## గ్రంధాలయంలో ఆటపాటలతో కూడిన శిక్షణ



**ఉలవపాడు, మే18, ప్రభాతవార్త** వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా విద్యార్థు లతో ముందుగా నీతి కథలు చదివించి, అనంతరం పిల్లల్లో దాగి ఉన్న సృజ నాత్మకత శక్తి వెలికితీసే క్రమంలో క్యార మ్స్, చెస్ ఆటల ఆడిపించి చివరిగా వారికి స్నాక్స్, డ్రింక్స్ అందజేసినట్లు గ్రంథపాలకుడు డి. కోటేశ్వరరావు తెలి పారు. ఈ శిక్షణలో 23 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యు.భాస్కర్ రాజు పాల్గొన్నారు.

## చెంచుగానిపాలెంలో ఎక్సైజ్ అధికారుల దాడులు



**కావలిరూరల్, మే18 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలం చెంచుగానిపాలెం గ్రామంలో అనధికారికంగా మద్యం సీసాలు విక్రయిస్తున్నవారిపై నెల్లూరు ప్రొహిబిషన్స్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ టి.శ్రీనివాసులు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసులు ఆదేశాలమేరకు ఆదివారం కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో చెంచుగానిపాలెం గ్రామంలో అనధికారికంగా మద్యంసీసాలు కలిగి ఉండగా తాతా వెంకయ్య వద్ద నుండి 180 యంయల్ కలిగిన పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని తాతా వెంకయ్యను అదుపులోకి తీసుకుని కావలి ప్రొహిబిషన్స్ అండ్ ఎక్సైజ్ పోలీసుస్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడుల్లో కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ యస్.శ్రీనివాసులు, కానిస్టేబుళ్ళు, హెడ్‌కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

## వేడుకగా దువ్వూరులో గంధమహోత్సవం



**సంగం మే 18 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ మొహమ్మద్ ఖాజా బందా నవాజ్ గేసుదరాజ్ రహమతుల్లా అలై గుల్బర్గా స్వామి వారి గంధమ హోత్సవం వేడుకగా జరిగింది. ఆస్తానా ఏనూరియాలో అల్ హ జహజరత్‌షేక్ షా నూరి సాహెబ్ ఆద్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తోలుత ఆస్ధాన ఏ నూరియాలో గంధాన్ని కలిపి సిద్దం చేశారు. అనంతరం ముస్లీం మత పెద్దలు పాల్గోని ప్రత్యేక ప్రార్దనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గంద మహోత్సవాన్ని తిలకించారు. గంద మహోత్సవానికి తరలి వచ్చిన భక్తులకు గంధాన్ని పంచిపెట్టి ప్రసాదాలు అందజేశారు. గంధ మహోత్సవం సందర్బంగా మధ్యహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్ధాన ఏ నూరియా కమీటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి నగర అధ్యక్షుడు గుత్తాను సన్మానించిన జనసేన నేతలు



**బుచ్చి మే 18 ప్రభాతవార్త** బుచ్చి పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తా శ్రీనివాసుల్ని బుచ్చి మండలం జనసేన అధ్యక్షులు మాదవ్, జనసేన నాయకులు సురేష్,సాయి అభి,బాబు, సాయి,మనోజ్,శేఖర్,కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు .శాలువ కప్పి సన్మానించారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వ నేతృత్వంలో తీసుకునే కార్యక్రమాల గురించి వారు చర్చించుకున్నారు.టౌన్ అధ్యక్షులు గుత్తా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## బుచ్చి నగర పంచాయితీలో అమరజీవి జయంతి వేడుకలు



**బుచ్చి మే 18 ప్రభాతవార్త** బుచ్చి నగర పంచాయితీలో అమరజీవి 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమరజీవి చిత్ర పటం ఏర్పాటు చేసి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, కమీషనర్ బాలకృష్ణా, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి,టిడిపినాయకులు తాళ్ళ నరసింహస్వామి అమరజీవికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడులు అమరజీవి సేవలు చిరస్మరణీయమని అన్నారు. అమరజీవి అందరి వాడని ఆమె కొనియాడారు. ఆయన అడుగు జాడలలో నేటి తరం ముందుకు పోవాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో నగర పంచాయితీ సిబ్బంది పాల్గోన్నారు.

## వైభవంగా పల్లకీసేవ



**కోవూరు మే 18 ప్రబాతవార్త** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్దానంలో బ్రహ్మోత్సవాలలో బాగంగా ఆదివారం ప్రాతః కాలంనే స్వామి ఆరికి ఆలయ ప్రధానార్చకులు నాగరాజా చార్యులు ఆద్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నాగవల్లి పత్రాలతో పూజలు చేపట్టారు. ఈ సందర్బంగా స్వామి వారికి పూలం గిసేవ పల్లకీసేవ కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉపయకర్తలుగా మొలకల ఆదిశేషారెడ్డి, జ్ఞాపకార్దం వారి కుమారులు శ్రీదర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహారించారు. రుత్వికులు సుబ్బయ్యస్వామి,నందకిషోర్ స్వామి,ఫణేంద్రస్వామి,భక్తులు పాల్గోన్నారు.

## క్లస్టర్ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

**కావలిరూరల్, మే18 ప్రభాతవార్త** క్లస్టర్ విధానంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని విశ్రాంత ఉపాధ్యాయురాలు చాకలికొండ శారద పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆమె ఆదివారం మాట్లాడారు. సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం ప్రారంభించిన పాఠశాల విద్యావిధానాన్ని నేటి ప్రభుత్వం మారుస్తుందని ఉపాధ్యాయులు ఆశించారన్నారు. క్లస్టర్ విధానం ద్వారా ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తరగతులను మార్పులుచేసి, విలీనాలు చేసి ఉపాధ్యాయులను, విద్యార్ధులను, వారి తల్లిదండ్రులను అయోమయానికి గురిచేయడం బాధాకరమన్నారు. గతంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రాథమికోన్నత, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్నత పాఠశాలలుగా స్థిరీకరించినట్లు చేస్తే ఈ అయోమయం తొలుగుతుందన్నారు. 1:40 ఒక సెక్షన్‌గా తరగతికి ఒకరు లేదా ఇద్దరు టీచర్లను కనీసం ఏర్పాటు చేయడం సబబుగా ఉంటుందన్నారు. ఇది అభివృద్ధికి సూచిక అవుతుందన్నారు. ఎయిడెడ్ స్కూళ్లలో రిటైర్ అవగా ఖాళీ అయిన బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలను ఈ విద్యాసంవత్సరంలోనే పూర్తిచేసి పేద, బడుగు విద్యార్ధులకు మేలు చేకూర్చాలన్నారు. ఆయా స్కూళ్లకు అనుబంధంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్ల భవనాలను మరమ్మత్తులు చేయించి మరుగుదొడ్లు, మంచినీరు వసతి కల్పించాలన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా టీచింగ్ ట్రైనింగ్ ఉన్న ఉపాధ్యాయుల నుండే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలియచేశారు. ప్రజలు ఇష్టపడి తెచ్చుకున్న ఈ కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని తప్పక పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్ధతుగా నెల్లూరు నగరంలో భారీగా తిరంగా యాత్ర




**నెల్లూరు, మే18, ప్రభాతవార్త-వైద్యం** అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ కొడతామని చెప్పి మరి ముష్కరుల పీచమణిచిన భారత ప్రధానికి, సైన్యానికి దేశ ప్రజలు అండగా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు నగరంలో వేలాది మంది ప్రజలు మనం సైతం దేశం కోసం అంటూ జాతీయ పతకాలు చేతబూని భారత మాతాకి జై అని నినదిస్తూ వీఆర్సీ సెంటర్ నుండి గాంధీ విగ్రహం వరకు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు తోడుగా యువకులు, విద్యార్థులు, మాజీ సైనికులు, వివిధ వర్గాల ప్రజలు వేయి అడుగులు త్రివర్ణ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. వందేమాతరం నినాదంతో వీఆర్సీ సెంటర్ మార్మోగింది. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మంత్రి నారాయణ మీడియాతో మాటాడుతూ 26 మంది అమాయక పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు కోలుకోలేని దెబ్బకొడతామని ఆ రోజే భారత ప్రధాని చెప్పినట్లుగానే అతి తక్కువ సమయంలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన భారత సైన్యం పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతుగా నిలిచే వారికి సరైన గుణపాఠం నేర్పిందన్నారు. పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టించిన త్రివిధ దళాల జవానులు అనిర్వచనీయమైన విజయం సాధించారని కొనియాడారు. అలాగే భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలపాలని కృషి చేస్తున్న భారత ప్రధానికి ఉగ్రవాదంపై పోరులో ప్రపంచంలో అన్ని దేశాలు సంఘీభావం తెలిపాయన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను భారత ప్రజలందరూ ఎప్పటికి గుర్తుంచుకుంటారని తెలియజేస్తూ వారికి ఘన నివాళులర్పించారు.

**భారత జోలికొలిస్తే తాటతీస్తాం:** నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిందని, తనుకు తానుగా మరొకరి జోలికి వెళ్ళదని, కానీ తమ జోలికి వస్తే తాట తీస్తామని భారత సైన్యం నిరూపించిందన్నారు.

**విధ్వంసాలకు చిరునామా పాకిస్థాన్:** ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం శాంతికాముక దేశమని చేసిన చరిత్ర ఎన్నడూ లేదన్నారు. సమయంలో విధ్వంసాలకు చిరునామాగా పాకిస్థాన్ మిగిలిపోయిందన్నారు. భారత సైనిక శక్తి ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. తిరంగా ర్యాలీలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ, మాజీ సైనికోద్యోగులు శ్యాంప్రసాద్, కళాధర్, రత్నయ్య, కూటమి నేతలు నూనె మల్లిఖార్జున యాదవ్, గనుకుల కిషోర్, అశేష ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతులు ఒక చోట.. నిర్వహణ మరో చోట..!

### - మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు



**ఉదయగిరి, మే18, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆలోచించి ఆచితూచి ప్రజల దగ్గర నుంచి ఫిర్యాదులు రాకుండా నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకొని మద్యం పాలసీ విడుదల చేసింది. కానీ మద్యం దుకాణాలు పాడుకున్నా ఎంబీ గుత్తేదారులు ప్రభుత్వం కన్ను కప్పి అనుమతి ఒక చోట ఉంటే వ్యాపారం మరొక చోట చేస్తూ లాభాలు గడిస్తున్నారు. తమకేది పట్టనట్లు గుత్తేదారులు ఇచ్చే మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు జోగుతున్నారు. ఇందుకు ఉదాహరణ ఉదయగిరి మండలం గండిపాలెం లో వెలసిన ఎంఆర్ఎస్ బ్రాందీ షాపు. ప్రభుత్వం బెల్టు షాపులు నిర్వహించడం నేరమని చెబుతున్నప్పటికి ఉదయగిరి సర్కిల్ పరిధిలో లెక్కకు మించి బెల్టు షాపులు ఉన్నాయని చెప్పడంతో అతిశయోక్తి కాదు. ఇటీవల ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి గ్రామంలో పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ఉన్న సభలోనే మహిళలు తమ గ్రామంలో బెల్టు షాపు తొలగించాలంటూ విన్నవించుకున్నారు. శాసనసభ్యులు గట్టి ఆదేశాలు జారీ చేసినప్పటికి బెల్టు షాపుల జోలికి అధికారులు వెళ్లలేదని సదరు మహిళలు అంటున్నారు. ప్రజల దగ్గర వేతనాలు తీసుకునే ప్రభుత్వ అధికారులు ఆత్మ విమర్శ చేసుకొని అనధికారిక బెల్టు షాపులపై బ్రాందీ షాపులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉదయగిరి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న అధికారి తాను కూడా విలేకరిని అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, సీఐ ఉద్యోగం ఉన్నప్పటికి విలేకరి అని చెప్పుకోవడం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని పలువురు అంటున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తహసిల్దార్



**కొడవలూరు, మే 18, ప్రభాతవార్త :** మండలంలోని మిక్కిలింపేట గ్రామంలో గ్రామ రెవెన్యూ వీఆర్వోగా ఏడుకొండలు పనిచేస్తున్న వారి కుమారుడు వివాహ వేదికలో స్థానిక తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మహంకాళి రూపంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, మే 18, ప్రభాతవార్త :** గ్రామ దేవతగా వెలసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ఉదయం భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా ఉదయం సాంప్రదాయ విధానంగా అమ్మవారికి పాలాభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం పూల అలంకరణ, పల్లకి సేవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొర్నా గిరి. ఉభయకర్తలు, ఆలయ సేవకులు పాల్గొన్నారు. భజన భక్త మండలి వారు భజన గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జనం కోసం జనవిజ్ఞాన వేదిక



**మర్రిపాడు,మే18,ప్రభాతవార్త:** జనం కోసం జనవిజ్ఞానవేదిక పనిచేస్తుందని జెవివి నాయకులు పేర్కొ న్నారు. మండల కేంద్రమైన మర్రిపాడు యుటిఎఫ్ కార్యా లయంలో ఆదివారం మండల మహాసభకు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకో వాల న్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిషేదం ఎంతో అవసరంతో కూడుకున్నపని అన్నారు.అనంతరం ప్లాస్టిక్ వలన వచ్చే అనర్థాల గురించి వివరించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేదాన్ని విధించినప్పటికీ విచ్చలవిడిగా వాడుతున్నారే తప్ప వాటి వలన వచ్చే అనర్థాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ప్లాస్టిక్ నిషేదంపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక** మహాసభ అనంతరం నూతన జెవివి కమిటీ ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గోపినాథ్, ఆరికట్ల పుల్లయ్య, అధ్యక్షులుగా ఎం.వి.సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్నెమరకల శ్రీనివాసులు, కె.వేణుగోపాల్, ప్రధానకార్యదర్శిగా షేక్ రసూల్‌బాబు, 10మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం డాక్టర్ గోపినాథ్‌ను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె.శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కొక్కంటి పోలయ్య, ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య,ఐద్వా నాయకులు మూలి ప్రమీల, మాజీ మండల వైసిపి కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసినందుకు కృతజ్ఞతలు



**వింజమూరు, మే18, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీన అంకు రార్పణతో మొదలై 17వ తేదీ శని వారం ఏకాంత సేవతో ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు గాని, భక్తులకు అసౌకర్యం కానీ లేకుండా సజావుగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దయవల్ల బ్రహ్మోత్సవాలు జరిగినందువల్ల ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా బ్రహ్మోత్సవాలకు అన్ని విధాలుగా సహకారం అందిం చిన విద్యుత్ శాఖ పోలీసు శాఖ పంచాయతీ, ఇతర శాఖల అధికారులకు, గ్రామ పెద్దలకు, పుర ప్రముఖులకు ఆయన పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## నేడే తెలుగుదేశం మహానాడు

**వింజమూరు, మే18, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహానాడు సోమవారం వింజమూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం ఎదురుగానున్న ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. కావున నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## రాపూరులో ఎక్కడ చూసిన షపి హత్యపైనే చర్చలు



**రాపూరు, మే 18, ప్రభాతవార్త** రాపూరు మండలంలోని తాతిపల్లి గ్రామ సమీపంలో హత్యకు గురైన షపి హత్యపై రాపూరులో ఎ నలుగురు గుమికూ డినా చర్చించుకుంటున్నారు. వివాదరహితుడైన షపిని చంపాల్సిన అవసరం ఎవరికి వచ్చింది. ఇందుకు గల కారణాలు ఎవంటూ చర్చించుకుంటున్నారు. ఎవరికి వారు వారికి తోచిన విధంగా హత్యకు గల కారణాలను చెపుతున్నారు. అయితే ఈ హత్యలో రాపూరుకు చెందిన వారి పాత్ర కూడా వుందని గుసగుసలాడుకుంటున్నారు. పోలీసులు సైతం ఎటువంటి గోడవలు లేకుండా ఎప్పుడూ ప్రశాంతంగా వుండే రాపూరులో ఇటువంటి హత్య సంఘటన జరగడం పట్ల ఈ కేసును ఛాలెంజిగా తీసుకోని విచారణ నిర్వహిస్తున్నారు. ఎదిఎమైనా పోలీసులు ఈ హత్యకు గల కారణాలను ఒకటి రెండు రోజులలో ఛేదించగలరన్న వాదనలు వినవస్తున్నాయి.

## జొన్నవాడ కామాక్షితాయి ఆలయానికి ఉత్సవ అధికారిగా విజయరాజు



**బుచ్చి మే 18 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుండి 27 వరకు నిర్వహిస్తుండగా కర్నూలు జిల్లా ఉరుకుంద శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వారి దేవస్ధానం ఉప కమీషనర్ కార్యనిర్వహణాధికారి మేడేపల్లి విజయరాజుని ముఖ్య ఉత్సవ అధికారిగా ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్బంగా ఆయన ఆదివారం నాడు శ్రీ స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉత్సక కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి దేవస్ధాన సహాయ కమీషనర్,కార్య నిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి ఆలయ సాంప్రదాయం ప్రకారం అధికారిని మేళతాళలతో స్వాగతించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అన్న ప్రసాద వితరణ,దర్శన క్యూలైన్లే, త్రాగునీరు, క్లాత్ పందిర్లు, విద్యుత్ దీపాలంకరణ, పోలీస్ బందోబస్తు, వైద్యసేవలు, ఉత్సవ సమయాలు, ప్రత్యేక రోజుల్లో ఇతర దేవస్దానం ముల నుండి విధులకు హాజరు అయ్యే సిబ్బంది తదతర ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. ఉత్సవ కమీటి చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, దేవస్ధాన సహాయ కమీషనర్,కార్యనిర్వహణ అధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి,ఉత్సవ కమీటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే





**కావలి, మే18 ప్రభాతవార్త** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కావలి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. ఈ యాత్రలో కావలి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర స్థానిక ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ స్టేడి యం వద్దనుండి ట్రంకు రోడ్డులోని జెండాచెట్టుమీదుగా ముసునూరు ఆంజనేయస్వామి గుడివరకు బైక్ర్యా లీను నిర్వహిస్తూ యాత్ర సాగింది. ఎమ్మెల్యే బైక్‌నడిపి ర్యాలీని ఉత్సాహపరిచారు. విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్, బిజెపి అను బంధ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ శోభాయాత్రలో వేలాదిగా హిందూప్రజలు పాల్గొన్నారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ పురవీధులు మారుమ్రోగాయి. అడుగడు గునా కాషాయజెండాలతో కావలి పట్టణం కళకళలాడింది. హిందూసంఘాలు, పట్టణ ప్రజలు భారీగా పాల్గొనడం జరిగింది.

## ఆకట్టుకున్న విదేశీ కరెన్సీ ప్రదర్శన



**కోవూరు, మే 18, ప్రభాతవార్త** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖ గ్రంధాలయంలో ఆదివారం ఏఎస్‌పేటకు చెందిన వాయిజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలకు సంబంధించిన కరెన్సీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎమ్మార్వో సురేంద్ర మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు ఇటువంటి కరెన్సీ సేకరణపై కూడా దృష్టి పెట్టాల న్నారు. అదే విధం గా ప్రతి రోజు గ్రంధాలయానికి వచ్చి గ్రంధ పఠనం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కరెన్సీ ప్రదర్శన ఏర్పాటు చేసిన వాయిజ్ అహ్మద్‌ను గ్రం ధాలయ బండాగారి వై.సురేం దర్‌రెడ్డి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఉపాధ్యాయులు పి.రంగారెడ్డి, వై.మునీంద్ర, రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ, చిన్నారులు ఉన్నారు.

## ఆకట్టుకున్న హనుమాన్ శోభాయాత్ర



**కోవూరు, మే 18, ప్రభాతవార్త** కోవూరులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ బంధువులంతా ద్విచక్ర వాహనాలపై కాషాయ జెండాలను చేబూని కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలు హనుమాన్ యాత్రకు ఘనంగా ఆహ్వానం పలికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులతో పాటు హనుమాన్ దీక్ష చేపట్టిన ఎక్కువ మంది భక్తులు కూడా ఈ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్రపరికరాలను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే



**తోటపల్లిగూడూరు, మే18, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రైతాంగానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద పనిముట్లను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రూ.3 కోట్ల 50 లక్షలతో 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు వివిధ రకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాకు 41 డ్రోన్స్ మంజూరైనట్లు తెలిపారు. 80 శాతం సబ్సిడీతో అవసరమైన వారికి గ్రూప్ ఆధారంగా డ్రోన్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలంలో రెండు డ్రోన్లు వరిగొండ పేదూరుకు కేటాయించినట్లు తెలిపారు. గతంలో వైకాపా పాలనలో వ్యవసాయ యాంత్రీకరణ విధానంలో రైతాంగానికి ఎంతో నష్టం జరిగిందని తెలిపారు. సోమశిల జలాశయంలో 47 టీఎంసీల సామర్థ్యం ద్వారా పుష్కలంగా రెండవ కారుకు నీటి సరఫరా ఉంటుందన్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ పాలనలో నీటి దుర్వినియోగం జరిగిందన్నారు. కూటమి పాలనలో అంచలంచలుగా అన్ని రంగాలలో అభివృద్ధి పనులు చేరుకుగా జరుగుతున్నాయన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. కూటమి ఎన్నికల వాగ్దానం మేరకు అన్ని పథకాలు అమలు అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం ద్వారా ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాటిని సరిచేయడంలో కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ది పొందేందుకు ఈనెల 20లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని కోరారు. ఎమ్మెల్యేచే యాంత్రీకరణ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు ఎస్.సురేష్‌రెడ్డి, జాఫర్ సాహెబ్, కెనాల్ డిస్ట్రి బ్యూటరి చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక నేత కోడూరు శ్రీనివాసులురెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, ఎంపీటీసీ కొణతం రఘుబాబు, కర్పూరంశ్రీనివాసులురెడ్డి, హరిరెడ్డి,చింత సీతారామయ్య, సుమన్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఇందుకూరుపేట ఏడీఏ రాజకుమార్, మండల వ్యవసాయా ధికారి శిరీష రాణి, తహశీల్దార్, ఎంపీడీఓ, ఆయా శాఖల అధికారులు, స్థానిక నేతలు, కార్యర్తలు పాల్గొన్నారు.

# బుచ్చిలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

## అమరజీవి అందరివాడు : చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి మే 18 ప్రభావార్త** బుచ్చిరెడ్డిపాళెంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య నాయకులు ఎం.వి శేషయ్య,తిరివీధి రాధాకృష్ణయ్య, సోల్లేటి ప్రభాకర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా వ్యవహారించారు. మొదట అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి,కమీషనర్ బాలకృష్ణా, అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అమరజీవి 12 జయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం అంతా ఒక వేడుకలా నిర్వహించాలని నిర్ణయించడం అబినందనీయ మని ముఖ్యమంత్రి చంద్ర బాబునా యుడుకి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఎం.వి శేషయ్య మాట్లాడుతు అమరజీవి జయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం అంతా వేడుకగా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం అద్బుతమని అన్నారు. సిఎంకి ,ఎంపికి, ఎమ్మెల్యేకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ప్రతి ప్రభుత్వ కార్యాలయాంలో అమరజీవి చిత్ర పటాలు తగిలించాలని ఆయన కోరారు. అనంతరం శ్రీగో పాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు అమరజీవి అందరి వాడని, ఆయను ఒక కులానికి ఆపాదించకూడదని అన్నారు. అంటరానితనంపై పోరాడని మహానీయుడని కొనియాడారు. టిడిపినా యకులు బత్తల హరి కృష్ణా, వింజం రామానాయుడు, కావలి వెంకటేశ్వర్లు, యిమ్మడిశెట్టి గోవిందయ్య, తాళ్ళ నరసింహ స్వామి, వాసవీక్లబ్ అధ్యక్షులు మాలేపాటి రవికుమార్, దుగ్గిశెట్టిహరినాద్, సరాబు వెంకట నాగేశ్వం రావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ,టిడిపి నాయకులు పాల్గోన్నారు

## వాహన తనిఖీలు ముమ్మరం చేసిన ఎస్సై వీరేంద్రబాబు



**తోటపల్లిగూడూరు, మే18, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని పలు ప్రాంతాలలో ఆదివారం ఎస్సై వీరేంద్రబాబు తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైకులపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అలా కాదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన వాహనదారులకు సూచనలు చేశారు. అలాగే వాహనాలు నడిపేవారు లైసెన్స్, ఆర్‌సీ వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలను బండిలో పెట్టుకొని తిరగాలని లేదంటే వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించి కోర్టుకు పెట్టడం జరుగుతుందని ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు. అలాగే వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తూ అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపాలన్నారు. వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు లేకుండా నడపటం చట్టరిత్య నేరమని, అలాంటి వారిపై చర్యలు తీసుకుని జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆదివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ చెకింగ్‌లో భాగంగా సుమారు 100 వెహికల్స్ చెక్ చేయగా అందులో 15 వాహనాలకు ఎలాంటి కాగితాలు లేకపోవడంతో వారిపై చర్యలు తీసుకోబడుతుందని ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ శరత్‌కుమార్, కానిస్టేబుల్ పవన్, గురు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 18 ప్రభాతవార్త:**ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ ఆకాంక్షించారు. ప్రభుత్వ నిర్దేశాల మేరకు శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ఆత్మకూరు బస్టాండ్ కూడలిలోని ఆయన విగ్రహానికి కమిషనర్ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంటరానితన నిర్మూలన, సమసమాజ స్థాపన, దళితుల దేవాలయాల ప్రవేశానికై జీవిత చరమాంకం వరకు పోరాడిన అభ్యుదయవాది అని పొట్టి శ్రీరాములును కొనియాడారు. స్వతంత్ర భారత దేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములని, వారిని స్మరించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని కమిషనర్ ప్రశంసించారు.

## వేడుకగా మహిళల హనుమాన్ శోభాయాత్ర

**కోవూరు మే 18 ప్రభాతవార్త** కోవూరులోని వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం హనుమాన్ చాలీసా భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రలో వారు కూడా స్వచ్ఛందంగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు కోవూరు పురవీధులలో కాషాయ జెండాలు చేతబూని నాలుగు మాడవీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. జై హనుమాన్ ,జై శ్రీరామ్, అందు నినాదాలు చేశారు. వీరికి గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.



## పాటూరు వేదికగా ముగిసిన రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ సమరం

### విశాఖపట్నం, తూర్పు గోదావరి జట్ల విజయం




**కోవూరు, మే 18,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం, పాటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్ 2025.26 పోటీలు ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిసాయి. రాష్టంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డరు. ఈ క్రీడా సంబరానికి ముఖ్య అతిధిగా టార్గెట్ బాల్ అసోషియేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి సురేస్ విచ్చేచారు.గత ఐదు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిలకడగా పతకాలు సాధిస్తోందని ఆయన కోనియాడారు.క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రత్యేక కోటా వుందని గుర్తు చేస్తూ, క్రీడలలో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సోంతం చేసుకోవచ్చని ఆయన అకాంక్షించారు. షూటింగ్ బాల్ రాష్ట ఆధ్యక్షులు భీమతాటివెంకటరమణయ్య మాట్లాడుతూ రాష్టంలో టార్గెట్‌బాల్ క్రీడ అభివృద్ధికి తమసహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడాకారుంతా క్రమశిక్షణతో ఆడాలని సూచించారు. తొమ్మిది జిల్లాల జట్లు పాల్గోన్న ఈ చాంపియన్ షిప్‌లో పురుషుల విభాగంలో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచింది. అనంతపురం జట్టు రన్నర్‌గా, తూర్పు గోదావరి జట్టు మూడో స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో తూర్పు గోదావరి జట్టు ఛాంపియన్‌గాఅవతరించగా, పశ్చిమ గోదా వరి జట్టు రెండో స్థానంలో, నెల్లూరు జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేత వివరాలు విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, మహిళలు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, ఉత్తమ క్రీడాకారులు పురుషుల విభాగంలో బెస్ట్ షూటర్ త్రివేష్(విశాఖపట్నం),బెస్ట్ డైమండ్ విని త్(అనంతపురం), మహిళల విభాగంలో బెస్ట్ షూటర్ నవ్య(తూర్పుగోదావరి),బెస్ట్ డైమండ్ అనూష(పశ్చిమగోదావరి), నిలిచారు. ఈ కార్యక్రమంలో టార్గెట్ బాల్ రాష్ట ప్రధానకార్యదర్శి సురే ష్,షూటింగ్ బాల్ రాష్ట అధ్యక్షులు బీమతాటీ వెంకటరమణయ్య, రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు,నెల్లూరు జిల్లా టార్గెట్ బాల్ అసోషియేషన్ వైస్ ప్రసిడెంట్ బట్టా పాల్ విల్సన్,జాయింట్ సెక్రటరీ పులివెందులమల్లిఖార్జున రావు,పారిశ్రామికవేత్త బడికాల శంకర్‌రఘునాథ్, తెలుగుదేశంపార్టీ నాయకులు గోనెల శ్రీనివాసులు, పెరెంట్స్ కమిటీ చైర్మన్ ఎన్.వెంకటేష్, క్రీడాకారులు,క్రీడా అభిమానులు పాల్గోన్నారు.




# పార్టీ బలోపేతం దిశగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అడుగులు

## నియోజకవర్గ అభివృద్ధిలో ప్రత్యేక మార్క్ కనబరుస్తున్న ఎమ్మెల్యే



**ఇందుకూరుపేట, మే18, ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అడుగులు వేస్తోంది. రాజకీయాలకు కొత్తైనా.. ఎన్నికల అనంతరం ఆమె పూర్తి స్థాయి రాజకీయ నేతగా.. పరిణితి చెందిన ఎమ్మెల్యేగా మారిపోయారు. పూర్తి స్థాయిలో నేతలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ స్థానిక సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. తన సొంత నిధులతో పాటు వీపీఆర్ ఫౌండేషన్ పేరుతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు నిరుద్యోగ యువతకు జాబ్ మేళాలు ఏర్పాటు చేయడంతో పాటు తన ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో వైద్య శిబిరాలు,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వంటి కార్యక్రమాల నిరంతరం చేపడుతూ ప్రజల్లో ప్రజలతో ఉంటున్నారు. ఈ నేపధ్యంలో పాత, కొత్త నేతలను కలుపుకుని వెళ్లడంతో పాటు పార్టీని నమ్ముకుని ఉన్న వారికి ప్రాధాన్యతనిస్తూ, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపునిస్తోంది. ముఖ్యంగా కోవూరు రాజకీయాల్లో తన మార్క్ రాజకీయానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ది కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్‌బాబు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ల సహకారంతో తాజాగా కోవూరు నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులను నియమించి, తన మార్క్ చూపించారు. మండల అధ్యక్షుల నియామకంలో తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేశారు. అంతే కాకుండా ఇటీవల చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలోనూ ఓ నిర్ణయం తీసుకు న్నారు. మండల అధ్యక్షులుగా గతంలో మూడు, అంతకు మించి పని చేసిన వారిని ఎంపిక చేయవద్దని నిర్ణయం తీసుకోవడంతో పాత వారికి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే భావించినా, పార్టీ తీసుకున్న నిర్ణయంతో అవకాశం లేకుండా పోయింది. కొత్తగా నియమించిన వారి ద్వారానే రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రశాంతిరెడ్డి ప్రణాళికలు చేస్తున్నారు. ఈ కొత్త అధ్యక్షులు ఎంపికలో అనేక ఆరోపణలు, విమర్శలు వస్తున్నా చేస్తున్నా.. అలా చేసేవారికి అవకాశం దక్కలేదన్న అక్కసుతో ఇలా ప్రచారం చేస్తున్నారన్న చర్చ కూడా నియోజకవర్గంలో జరుగుతోంది. కోవూరు నియోజకవర్గంలోని మండలాల నూతన అధ్యక్షులు ఎవరు..? గతంలో ఏం చేసేవారు..? పార్టీకి విధేయులా..? కాదా ..? ఈ ఎంపిక కరేక్టేనా ఓ సారి పరిశీలిద్దాం.

కోవూరు మండలం కోవూరు మండల అధ్యక్షుడిగా కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఆయన పార్టీకి విధేయుడు. అంతే కాకుండా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డికి ముఖ్య అనుచరుడు. అలాగే కోడవలూరు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు. ఆయన కమ్మ సామాజికి వర్గానికి చెందిన నేత.రైతుకూడా.. మండల, నియోజకవర్గ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించేవారు. ఉత్సాహవంతుడు. ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత నివ్వాల్సిన క్రమంలో వెంకటేశ్వర్లు నాయుడును ఎంపిక చేశారు. ఇక విడవలూరు మండల అధ్యక్షుడిగా ఏటూరు శ్రీహరిరెడ్డిని నియమించారు. ఆయన అతి సామాన్యుడు. పార్టీకి విధేయుడు. అందరితో సత్సంబంధాలు కలిగి పార్టీకి విదేయుడు. ఈ విధేయతే ఆయన ఎంపికకు కారణం అయింది. అలాగే.. ఇందుకూరుపేట మండలం రెడ్డి వర్గ ప్రాబల్యం ఉన్న మండలం. అక్కడ రెడ్డిని పెట్టాలని జిల్లాకు చెందిన ఓ రాష్ట్ర స్థాయి నేత సూచనతో ఏకొల్లు పవన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. గతంలో 25 ఏళ్ల పాటు యాదవ సామాజిక వర్గం, మరో 12 ఏళ్లు కమ్మ సామాజిక వర్గం వారు అధ్యక్షులుగా పని చేశారు. టీడీపీ ఆవిర్భావం సమయంలో ఇక్కడి నుంచి రెడ్డి సామాజిక వర్గం వారే ప్రాతినిధ్యం వహించడం విశేషం. మళ్లీ ఇన్నాళ్లకు పవన్‌రెడ్డికి అవకాశం దక్కింది. బుచ్చిరెడ్డిపాలెం మండలానికి వచ్చేసరికి.. దామరమడుగుకు చెందిన బెజవాడ జగదీష్‌కు అవకాశం కల్పించారు. విద్యార్థి దశ నుంచి ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లో కీలక భూమిక పోషించి, విద్యా రంగంలో అనేక సంస్కరణలకు మార్పులకు తన వంతు భూమిక పోషించారు. సమాజంలో బ్లడ్, మెడికల్ క్యాంపులు నిర్వహించి బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రాంతాల్లో వైద్య సహాయం చేయించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. చదువుకున్న యువతకు ఉపాధి కల్పించే జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. అతడు విద్యావంతుడు,వారితాతలు, తండ్రులు..మొన్నటి సార్వత్రిక ఎన్నికలవరకు కమ్యూనిస్టు బ్యాగ్రౌండ్. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని చోట్లా వైసీపీ కైవసం చేసుకున్నా.. దామర మడుగులో ఫ్యాన్‌ను తిరిగనివ్వలేదు. సర్పంచ్, ఎంపీటీసీ రెండు కైవసం చేసుకోవడంలో జగదీష్ కుటుంబం కీలక పాత్ర పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు వేమిరెడ్డి ఆహ్వానం మేరకు వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ ప్రాంతంలో టీడీపీకి ఎప్పుడూ రాని మెజార్టీని వారు తీసుకొచ్చారు. ఈ నేపధ్యంలోనే జగదీష్‌కు మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. ఇక ..బుచ్చి టౌన్ గౌరవ అధ్యక్షుడిగా గుత్తా శ్రీనివాసులుని ఎంపిక చేశారు. ఈయన విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ నేపధ్యం.. ఉపాధ్యాయుడు, ఆ తర్వాత ఉపాధ్యాయ సంఘ నేత, సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. రెండేళ్ల క్రితం వీఆర్ఎస్ ఇచ్చేశారు. వేమిరెడ్డి, నారాయణ ఆయనను పార్టీలోకి తీసుకున్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తుండటంతో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో.. బుచ్చి గౌరవ అధ్యక్ష గౌరవం దక్కింది.